నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com

## ఏచూరి బహు ప్రజ్ఞాశాలి

- సీతారాం ఏచూరి గొప్ప కమ్యూనిస్టు యోధుడు
- ఘనంగా నివాళి



నవతెలంగాణ-మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వామపక్ష లకు వేగుచుక్కగా దిక్సూచిగా,ఏచూరి బహు ప్రజ్ఞాశాలి అని బహుభాషా కోవిదుడని, కార్మిక కష్టజీవుల తరఫున నిరంతరం గళం విప్పిన గొప్ప కమ్యూనిస్టు యోధుడని ,దేశానికి ఎంతో సేవ చేయాల్సి ఉన్న తరుణంలో ఆయన మరణం యావత్తు దేశానికి దేశానికి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అన్నారు. ఆదివారం భూత్పూర్ మండలం వెలికిచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నరసింహ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి బహు ప్రజ్ఞాశాలి అని, బహుభాషా పండితుడని,కార్మిక కష్టజీవుల తరపున నిరంతరం గళం విప్పిన కమ్యూనిస్టు యోధుడని కొనియాడారు.అంతేకాదు దేశానికి ఎంతో సేవ చేయాల్సి ఉన్న తరుణంలో ఆయన మరణం యావత్తు దేశానికి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఏచూరి కార్మిక వర్గం తరపున చట్టసభల్లోనూ గళమెత్తేవారని గుర్తుచేశారు.నేడు దేశంలో పార్టీలకతీతంగా ఏచూరి సేవలను కొనియాడు తున్నారంటే ఆయన ప్రతిభా, రాజకీయ దురంధత్వం అందరినీ ఆకర్షించిన గొప్ప మార్క్సిస్ట్ యోధుడని కొనియాడారు. నేడు దేశంలో ఆధిపత్య భావ జాలానికి వ్యతిరేకంగా, అగ్రవర్ణలకు వ్యతిరేకంగా దేశంలో మత సామ రస్యం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం, రాజ్యాంగం రక్షణ కోసం ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దేశ, అంతర్జాతీయ కార్మిక ఉద్యమానికి ఆయన మరణం తీవ్ర లోటు అన్నారు.వామపక్ష లకు వేగుచుక్కగా దిక్సూచిగా ఏచూరి వ్యవహరించాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇందులో చంద్రమ్మ నాగమణి నరసింహులు నాగయ్య పాల్గొన్నారు

## దళితుల కాలనీల సమస్యలను పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ జగన్

నవతెలంగాణ- జడ్చర్ల



దళితుల కాలనీలలో సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పీ జగన్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జడ్చర్ల కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ దళితుల సమస్యల పైన మల్లె బోయిన్పల్లి భూ రెడ్డి పల్లి ,మాచారం ,నెక్కొండ ,గోప్లాపూర్ గ్రామాల దళితుల కాలనీలలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత రైతులకు అసైన్మెంట్, గైరాన్ భూములకు రైతు రుణమాఫీచేయాలన్నారు. దళితుల కాలనీలలో పేరుకుపోయిన చేత్తను తొలగించాలన్నారు.అదేవిధంగా కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ఇల్లుతో పాటు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. గ్రామాలలో నేటికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న దళితుల జీవితాలలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. రోజువారి కూలీలుగా, ఆటో డ్రైవర్లుగా, అడ్డమీది కూలీలుగా జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.దళితులు చనిపోతే పూడ్చి పెట్టడానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని నిబంధనలో ఉన్న ప్రభుత్వాలు సంబంధిత అధికారులు జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దళిత రైతులకు సంబంధించి అసైన్మెంట్ గైరాను భూములకు రైతు రుణమాఫీని వర్తింప చేయాలన్నారు. లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పొలమోని వెంకటయ్య, ఈర్లపల్లి యాదయ్య, సత్యమ్మ, పోశయ్య దళితులు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## హన్వాడ విశ్వబ్రాహ్మణుల నూతన కార్యవర్గ ఎన్నిక

నవ తెలంగాణ- హన్వాడ



హన్వాడ మండలం విశ్వబ్రాహ్మణుల సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు వడ్ల శేఖరా చారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలం గౌరవ అధ్యక్షులు గుండాల వడ్ల బ్రహ్మాచారి, వడ్ల రామ కృష్ణచారి ,కార్యనిర్వాహక అధ్యక్షులుగావడ్ల శ్రీహరిచారి, అధ్యక్షులుగా వడ్ల సత్తయ్య చారి, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు చారి, ప్రధాన కార్యదర్శిగా కమ్మరి వెంకటేష్‌చారి, సహాయ కార్యదర్శిగా వడ్ల రాజు చారి, కోశాధికారిగా వడ్ల విష్ణువర్ధన్ చారి ,శేఖరా చారి, బ్రహ్మదత్తచారి, రవీంద్ర చారి, శంకరాచారి, శేఖర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వడ్ల శేఖరా చారి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల కార్యవర్గం విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

నవతెలంగాణ - రాజాపూర్




రోడ్డు నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ఐ రవి నాయక్ అన్నారు. మండల కేంద్రంలో వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు రాజపూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో శనివారం వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు జాతీయ రహ దారి ముఖ్య కూడలి దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాల వేగాన్ని గమనిస్తూ రోడ్డు క్రాస్ చేయాలని వాహనదారులకు సూచించారు.రోడ్డు నియమనిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. లైసెన్సు లేనివారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. ఒకవేళ లైసెన్సు లేకుండా రోడ్డుపైకి వస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించాలన్నారు.

## మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

- మిల్లి మహాజ్ ప్రతినిధులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మైనార్టీల సంక్షేమాన్ని ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిం చాయని మిల్లీ మహాజ్ మహ బూబ్ నగర్ చీఫ్ ప్యాట్రన్ ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్‌పాషా, కన్వీనర్ తఖీ హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 1948 సెప్టెంబర్ 17న ఏడో నిజాంనవాబ్ తన అధికారాలను భారత ప్రభుత్వానికి బదిలీ చేసినట్లు తెలిపారు.అయితే ఈ 76 ఏళ్లలో ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర పాలకులు ముస్లింలతోపాటు అన్ని వర్గాల ప్రజల పట్ల వివక్ష చూపించారన్నారు. ప్రత్యేక తెలంగాణలో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లింలలో కొంత ఆశలు పెరిగాయని, కాని గత ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి సంవేర్చలేదన్నారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ముస్లింలు ఏకపక్షంగా కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారన్నారు. ఆ పార్టీ అధికారంలోకి రావడంలో ముస్లిం మైనార్టీలు కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు.ముస్లింలకు 8శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లిం మైనార్టీలకు సబ్ ప్లాన్ అమలు చేసి విద్య, వైద్యం, గృహనిర్మాణం, ఉపాధి రంగాల్లో ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. మైనార్టీలకు సమాన అవసరాల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని వారు కోరారు. ఈనెల 17న జిల్లా కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో కోకన్వీనర్ ఖుద్దూస్ బేగ్, ప్రతినిధులు అహ్మద్ సనా, అబ్దుల్లా సున్నీ, నూరుల్లా, ఆబిద్ మొహియోద్దీన్, అబ్దుల్ సమీ, ఉస్మాన్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు అంబేద్కర్ సంఘం సంఘీభావం

నవతెలంగాణ- మహమ్మదాబాద్



గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే జీతాలు వేయాలని మహబూబ్నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మూడో రోజుకు చేసిన కార్మికుల సమ్మె చేరింది. వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ కార్మికులకు 12 నెలల నుండి జీతాలు వెయ్యకపోవడంతో వాళ్ళ కుటుంబ పోషణ ఎలా జరుగుతుందన్నారు. మూడు రోజుల నుండి కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహ రిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కార్మికులకు జీతాలు అకౌంట్లో వేయాలని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచా యతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ వేణు గౌడ్,రంగయ్య, మన్సూర్, శివరాములు, రాములు,గుళ్ళ వెంకటయ్య,కిష్టయ్య,రఘు,టి రాములు,వెంకటయ్య, చంద్రమ్మ,నాగమణి, వెంకటమ్మ,మొగులమ్మ,భీమమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అప్పంపల్లి వీరులకు

# అందని పరిహారం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని చిన్న చింత కుంట మండలం అప్పంపల్లి గ్రామ వీరోచిత పోరాటాల గురించి తెలంగాణ రాష్ట్రంలోనూ..ప్రజలందరికీ తెలిసినా ప్రభుత్వం చిన్న చూపు చూడటం భావ్యం కాదని పలుపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా పాలమూరు జిల్లా కు చెందిన నాయకులే ముఖ్యమంత్రిగా ఉన్న నేపథ్యంలో ఈ దపా తెలంగాణ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని కోరుతున్నారు.తొలి తెలంగాణ పోరాటం చేసిన అప్పంపల్లి గ్రామస్తుల వీర మరణాలు భావితరాలకు సూర్తిగా నిలవాలనే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అప్పంపల్లి గ్రామాన్ని చరిత్రలో నిలిచేవిదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ..17 సెప్టెంబరు సందర్బంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం

- వీరోచిత పోరాటాలకు స్పూర్తి అప్పంపల్లి పోరాటం
- అప్పంపల్లి గ్రామస్తుల పోరాటం నేటి యువతకు స్పూర్తి
- స్వతంత్ర్యం కోసం 11 మంది వీరమరణం
- చాకలి కిష్టన్నది మొదటి అమరత్వం
- పాలమూరులో ఉత్తేజాన్ని ఇచ్చిన తెలంగాణ సాయుధపోరాటం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర విలీన పోరాటంలో అసువుల బాసిన అప్పంపల్లి. గ్రామ ఆమరుల కుటుంభాల పరిస్థితి నేటికి దయనీయంగానే ఉంది.ప్రభుత్వాలు పాలకులు మారుతున్నా.... ఆపోరాటాలకు గుర్తింపే లేకుండా పోయింది. ఏటేటా సెప్టెంబరు 17న అమరుల త్యాగాలను స్మరించుకోవడమే తప్ప వారికి శాశ్విత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిధర్శనంగా చెప్పవచ్చు.చరిత్ర పుటల్లో అప్పంపల్లికి ఒక పేజీ కెటాయించారే తప్ప చేసిందేమి లేదని గ్రామస్తులు తెలిపారు. వీరుల కుటుంబాలు నేడు కూడు, గూడు , గుడ్డకు సైతం కరువయ్యారని పలువు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వీరోచిత పోరాటం జరిగి 11 ఉద్యమ కారుల అమరత్వానికి ఆ ఊరు రాష్ట్రంలోనే పేరెన్నిక కలది. ఆ ఉద్యమంలో చాకలి కిష్టన్నను ముష్కరులు మొదట పొట్టన పెట్టుకున్నారు. ఆయినా ఆ ఊరి ప్రజలు ఉద్యమాన్ని వీడలేదు పోలీసులకు లొంగలేదు. దీంతో వరస బెట్టి మరో 10 మందిని తూపాకులతో కాల్చారు. అ ఊరు మహబూబ్‌నగర్ జిల్లా చిన్న చింత కుంట మండలంలోని గ్రామం ఇప్పుడది కౌకుంట్ల మండల పరిధిలోకి వచ్చింది.2011 జనాభా లెక్కల ప్రకారం ఆ ఊరి జనాభ 2476. ఈ గ్రామం మండల కేంద్రం అయిన చిన్న చింతకుంట నుంచి 17 కిలోమీటర్లు ఉంది. గద్వాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. తెలంగాణ విలీన ఉద్యమంలో ఆగ్రామం పోషించిన పాత్ర మరవలేనిది.వీరి జ్ఞాపకార్థం కోసం ఊరి మద్యలో అమరుల స్థూపాన్ని నిర్మించారు. 3 బాషా ప్రాంతాలుగా 16 సంస్థానాలుగా ఉన్న నిజాం సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి జరిగిన పోరాటమే తెలంగాణ ఉద్యమం. ఈ ఉద్యమంలో అప్పంపల్లి మొదటి స్థానంలో నిలిచింది.

1947 అక్టోబరు 7న జరిగిన పరిణాలమే అప్పంపల్లి సంఘటనగా చరిత్రలో నిలిచాయి. ఆరోజు ఆత్మకూరు, అమరచింత, సంస్థాన పరిధిలోని అప్పంపల్లి గ్రామంతో తెలంగాణను భారత్ విలీనం చేయాని బెల్లం నాగన్న , నాయకత్వంలో నిజాం పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. అప్పంపల్లి పరిసర గ్రామాలైనా నెల్లికొండ, వడ్డెమాన్, దాసర్లపల్లి, లంకాల , అమరిచంత, నర్వ, తధితర గ్రామాలకు చెందిన రెండు వేల మంది ఉద్యమ కారులు తెలంగాణ విలీనం కోసం సత్యాగ్రహం చేశారు. మహబూబ్‌నగర్ నుంచి రిజర్వుడు దళాలను రప్పించి సైనిక చర్య జరిపారు. బెల్లం నాగన్నతోపాటు నాగిరెడ్డి, తెలుగుఆశన్న, రాంచంద్రారెడ్డి, బుచ్చారెడ్డి, అరెస్టు చేయాలని పోలీసుల ప్రయత్నాలను ప్రజలు అడ్డుకున్నారు. ప్రజలలో ఉన్న కటికె నాగమ్మ అనే మహిళ కారం పోడి చల్లి పోలీ సులపై తిరగబడింది. ఆసాయంత్రం ఉద్యమ కారులపై కాల్పులు జరపడంతో 11 మంది ఉద్యమకారులు నేలకొరిగారు. వీరిలో మొదట వీర మరణం చాకలి కుర్మన్న, మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.అదే సమయంలో నెల్లికొండకు చెందిన కుక్కల కిష్టన్న తన ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేశారు.అప్పటి తాలూక గిర్దార్ పోలీసు ఇన్‌స్పెక్టర్ ఇతన్ని అరెస్టు చేసి తీసుకెల్తుండగా ప్రజలు ప్రతిఘటనతో కిష్టన్నను వదలి పోయారు.

ఉమ్మడి జిల్లాలో దళనాయకులు రంగమ్మతో పాటు అప్పంపల్లి అమరుల పోరాట పటిమ ఈ ప్రాంత ప్రజలకు సుపరిచతమే. తెలంగాణ సాయుదపోరాటంలో దళనాయకురాలుగా పనిచేసిన రంగమ్మ కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ లో ఆమే తెలంగాణ విలీనం కోసం పోరాటం చేశారు. ఆమె ఉద్యమ ప్రభావం కల్వకుర్తి, మహబూబ్ నగర్‌లోనూ..పడింది. నల్లమల దళనాయకురాలిగా ప్రధాన పాత్ర పోషించిన ఆమే ఆయుధం లేకుండా శత్రువుతో పొరాడలేమని పెద్దకొత్తపల్లి పోలీసుస్టేషన్‌పై దాడి చేసి ఆయుధాలను సేకరించింది.భూస్వాములు జాగీర్‌దారులకు రంగమ్మ ఆనాడు సింహసప్పంగా మారింది. లింగాల ప్రాంతంలో రంగమ్మ దళం వచ్చి పేదలు ఆకలితో అల మటించే వారికి కోసం భూస్వాములు గడీల నుంచి ధాన్యాన్ని ఎత్తుకెల్లి పేదలకు పంచిన చరిత్ర రంగనాయకమ్మది. పెద్ద ఆసాముల దగ్గర ఉన్న అప్పు పత్రాలు తీసుకొని చించివేసి రుణవిముక్తి చేశారు. ఇటువంటి పనులను చేయడం వల్ల ఈమే...ఈ ప్రాంతంలో రాణి రంగమ్మగా పేరు సంపాదించారు. రజాకార్లు, జాగీర్ దారులు ఈ ప్రాంతంలోని అందమైన అమ్మాయిలను ఎత్తుకెల్లి హింసించి అనేక రకాలుగా హిసించేవారు. వీరి ఆగడా లను ఎదురుకోవడానికే చిన్న తనంలోనే ఆమె కమ్యూనిష్ట పార్టీ ఆధ్వర్యంలో చేరి ఆమె దళనాయకురాలుగా పనిచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుదపోరాటం విరమించినా నల్లమలలో మాత్రం రంగమ్మ తన పోరాటాన్ని కొనసాగిస్తూ దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ వచ్చారు. దీంతో పుచ్చలపల్లి సుంద రయ్య నల్లమలకు వచ్చి తెలంగాణ సాయుధ పోరాటాన్ని మనం పార్టీగా ఆలోచించి ఉపసంహరించుకున్నాం.మీరు ఉద్యమాన్ని ఆపాలని తెలియచేశారు. దీంతో ఆమే ఉద్యమాన్ని ఆపినా....ఈమేపై కేసుపెట్టి జైలుకు పంపారు. అయితే..ఆమె అప్పటికే గర్భవతి కావడం జైలులోనే బిడ్డకు జన్మ నివ్వడం చారిత్రాత్మకం.ఆమె కోర్టుకు వస్తుందని తెలిసి ఈ ప్రాంతం నుంచి వేలాది మంది రంగమ్మను చూడానికి వచ్చేవారు.అంతటి ప్రజాదరణ కల్గిన రంగమ్మ ఇప్పటికీ మన మద్యలో ఉండటం విశేషం. ఇంకా ఈ జిల్లాలో కే .కిష్టన్న,లింగోజీరావు, సంఘం పెద్ద మల్యయ్య, కందికొండ రామస్వామి, మంత్రి శ్రీనివాస్‌రావు తదితరులు రంగమ్మ స్పూర్తితో తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ కారులకు కోరియర్‌గా సహాయకులుగా పనిచేసిన చరిత్ర వారిది. అలాంటి ఉద్యమ స్పూర్తితో మహబూబ్‌నగర్ జిల్లాలో మరో చైతన్య సూర్తిని రగిలించే విధంగాఉద్య మాలను బలోపేతం చేయాలని సామాజిక ఉద్యమ కారులు, సోషలిస్టులు కోరుతున్నారు.

### అప్పంపల్లి వీరులు :

తంగెడి రాంరెడ్డి, తంగెడ్డి లక్ష్మారెడ్డి, తంగెడి బాల్‌రెడ్డి, చాకలి కుర్మన్న, పోతురాజు ఈశ్వరయ్య, కటికె నన్నెమ్మ, హరిజన్ కిష్టన్న, హరిజన్ తిమ్మన్న, గొల్ల గజ్జలన్న, వడ్డెమాన్ నర్సన్న, కుర్వ సాయన్నలు అప్పంపల్లిలో జరిగిన పోలీసు కాల్పుల్లో తూటాలకు బలి అయ్యారు. వీరు చనిపోయిన తర్వాత ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందలేదు. తంగెడి రాంరెడ్డికి మనుమడు భీమ్‌రెడ్డి ఉన్నారు.తంగెడి లక్ష్మారెడ్డికి రవిందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి మనుమడు శేఖర్‌రెడ్డితో పాటు ఐదు మంది ఉన్నారు.చాకలికుర్మన్న, పోతురాజు ఈశ్వరయ్య కుటుంబాలకు కనీసం పక్కా ఇల్లు కూడా లేదు. కటికె నన్నెమ్మ, హరిజన్ కిష్టయ్యలతో పాటు 11 మంది అమర వీరుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. వీరితో పాటు ఇంకా గార్లపాడి భీమ్‌రెడ్డి.మాలకిష్టన్న, ఈడిగె తిమ్మక్క, పెండెం కుర్మన్న, బలరాం గౌడ్, తంగెడి హన్మంత్‌రెడ్డి, తెల్గు ఆశన్న, తంగెడి గంగిరెడ్డి, ఈడిగె రాజమ్మ, తాలం చిన్న బాలప్ప, లక్కిడి దొడ్డి నాగిరెడ్డిలు కోమటి రామకృష్ణయ్య, నెల్లి బాల్‌రెడ్డి, కావలి రాయప్ప, వేముల నడిపి బుచ్చారెడ్డి, రాంచంద్రారెడ్డి, లక్ష్మినారాయణరెడ్డిలు పోలీసులకు ఎదురు నిలిచిన వారిలో ఉన్నారు.

## గావినోళ్ళ కృష్ణారెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి నివాళి





నవతెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, దమగ్నాపూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తండ్రి జీ .కృష్ణారెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.కష్టకాలంలోనే మనోధైర్యంతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కాగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి జి.కృష్ణారెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం దమగ్నాపూర్ చేరుకొని దేవరకద్ర ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన 12 రోజుల దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు.రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి .చిన్నారెడ్డి ,నాగర్ కర్నూల్ పార్ల మెంట్ సభ్యులు మల్లురవి, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ,వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, ఎస్.మోహన్ రావు ,అడిషనల్ ఎస్పీ రాములు,ఎమ్మెల్యేశ్రీనివాస్‌రెడ్డి,మెఘారెడ్డి, వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి, చిట్టెం పర్ణికారెడ్డి, వీర్లపల్లి శంకర్, వాకిటి శ్రీహరి, కూచకుళ్ల రాజేష్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరిత,మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు
- హన్వాడ మండలంలోని ముని మోక్షం గ్రామ శాఖ మహాసభ
- సర్వే నెంబర్ 89లో 60 మంది రైతులకు పాస్ పుస్తకాలివ్వాలి




నవ తెలంగాణ- హన్వాడ

ప్రజాసమస్యల పై నిరంతరం పోరాటం నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. హన్వాడ మండలంలోని ముని మోక్షం గ్రామ శాఖ మహాసభ బాలయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది.ముందుగా పార్టీ జెండాను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ఎగుర వేశారు. ముందుగా సీపీఐ(ఎం) అల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి,పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య, మహబూబ్నగర్ జిల్లా మాజీ ఐద్వా కార్యదర్శి లక్ష్మీదేవమ్మకు ఘనంగా నివాళులుఅర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం పోరాటం చేయలన్నారు. ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల్ని పోరాటాలలో పాల్గొనేటట్లు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులు కూలీలు, కార్మిక వ్యతిరేక విధా నాలను అవలంబిస్తుందన్నారు. కులమతాన్ని రెచ్చగొడుతూ, ప్రజల మధ్యఅనైక్యత సృష్టిస్తుం దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీరైతు భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని సర్వే నెంబర్ 89లో 60 మంది రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు ఇవ్వా లని డిమాండ్ చేశారు. ముస్లింలకు స్మశానానికి స్థలం కేటాయించాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ సీసీ రోడ్లు వేయాలని, అసంపూర్తిగా ఉన్న అంగ న్వాడీ బిల్డింగ్ పూర్తి చేయాలన్నారు. ఈమహా సభలో మండల కార్యదర్శి ఏ.లక్ష్మయ్య,నాయకులు, వెంకటయ్య, శ్రీనాథ్, బాలయ్య, పాల్గొన్నారు.

## టాస్క్ సీఓఓ గా సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా (సీఓఓ) ప్రముఖ ఎన్‌ఆర్ఐ ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం చౌదరిపల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి గత రెండేళ్లుగా ఇటు కాంగ్రెస్ అటు ఐక్యతా పౌండేషన్ ద్వారా విస్తృతమైన కార్యక్రమాలు చేశారు.పార్టీకి ప్రజలకు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు సీఓఓగా అవకాశం కల్పించారు.ప్రస్తుతం ఆయన ఇండియాలో లేనందున ఈనెల 18న బాద్యతలు తీసుకునే అవకాశ మున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రికి సన్ని హితంగా ఉన్న సుంకిరెడ్డికి ఇంకా మంచి అవకాశం ఇస్తారని అందరూ... ఊహించారు. ఎమ్మెల్సీ, లేక మరో కార్పోరేటు పదవి అయినా వస్తుందను కున్నారు. ఈ ప్రాంతంలో ఆయన ఐక్యతా పౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన సుంకిరెడ్డి ఎన్నికలకు ముందు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో గ్రామ పంచా యితీలు, తండాలలో ఉన్న పాఠశాలలకు మౌళిక వసతుల రూపకల్పనకు కృషి చేశారు. పాఠశా లల్లో మినరల్ వాటర్, బేంచీలు విద్యార్థులకు పుస్తకాలు, పేదల పిల్లలకు ఫీజుల చెల్లింపు తధితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా కోట్ల రూపాయలు ఖర్చు చేసి దేవాలయాల నిర్మాణం చేశారు. ఇంకా సీసీ రోడ్లు వేశారు. కాని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ వచ్చింది. అయినా ఆయన పార్టీపై నిబద్ధతతో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేశారు. ఇప్పుడు టాస్క్ ద్వారా స్కిల్ అభివృద్ధి చేసే అవకాశం రావడం పట్ల ఉమ్మడి జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### టాస్క్ సిఓఓగా రావడం స్వాగతిస్తున్నాం

ప్రముఖ ఎన్‌ఆర్ఐ ఐక్యతా పౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డికి టాస్క్ సీఓఓగా అవకాశం రావడాన్ని స్వాగతిస్తున్నాం. యువత పట్ల ఆయనకున్న మక్కువ సేవ చేసే తపన ఉంది. నైపుణ్యం అనే అంశం పట్ల ఆయనకు సంపూర్ణ అవగహన ఉంది. ఆరంగానికి మంచి న్యాయం చేయగలడు.

కొడిదల రాముడు,
కాంగ్రెస్ యువజన నాయకులు

## విద్యార్థిని సన్మానించిన బీసీ నాయకులు

నవతెలంగాణ- మహమ్మదాబాద్



ఇటీవల అగ్రిసెట్టు ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మండల పరిధి లోని దేశయిపల్లి గ్రామానికి చెందిన వేణు యాదవ్, తల్లిదండ్రులను ఆదివారం రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుర్ర వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ. రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం 92 మార్కులు సాధించిన విద్యార్థి ఇటు తల్లిదండ్రులకు, ఈప్రాంతానికిమంచి పేరు తేవడం ఎంత గర్వంగా ఉన్నదని అన్నారు.భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అఖిలభారత యాదవ్‌మహాసభ ఉపాధ్యక్షుడు మన్నె బస్వరాజ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం.నారాయణ, మండల యువజన కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్‌మధు,విద్యార్థితల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథ నిమజ్జనం

నవతెలంగాణ- బాలానగర్



వాడవాడలో పూజలు అందుకున్న గణ నాథుడు ఆదివారం నిమజ్జనానికి సిద్ధ మయ్యారు. గల్లీల సహితం వాడ వాడల సైతం 9 రోజుల పాటు పూజలు అందు కున్న గణనాథుడు ఆది వారం నిమజ్జనం అయ్యారు. వినాయక ఇక మీకు సెలవయ్య అనే రైల్వే స్టేషన్ సమీ పంలో గల హను మాన్ దేవాలయంలో కొలువుతీరిన గణ నాథుడు ఆదివారం నిమజ్జనం అయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ భర్త జిల్లా ఓపీసీసీఎల్‌చైర్మన్ తిరుపతి. పురుషోత్తం రెడ్డి. యాదయ్య. రైల్వేశ్రీనివాస్వి.నోద్. నరసింహయ్య. రాజేందర్ సత్యం. కటిక శీను పలువురు పూజలు జరిపి నిమజ్జనం చేశారు.

## వినాయక పూజలో యువనేత అభిమన్యు రెడ్డి



నవతెలంగాణ- రాజాపూర్

వినాయక చవితి నవరాత్రి ఉత్స వాలలో భాగంగా రాజాపూర్ మండల్ చోక్కంపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నెలకొల్పిన గణ నాథుడుకి అలాగే అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక వద్ద స్వామి వారికి బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు మెంబెర్స్, పలువురు నాయకులు, యూత్ వింగ్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సంతలో ఉచిత భోజనం

నవతెలంగాణ- నవాబ్‌పేట



ఆదివారం నవాబుపేట మండల కేంద్రానికి సంతకు వచ్చే( అంగడి) ప్రజల కొరకు జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండవ వారం ఉచిత భోజన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేకే ట్రస్ట్ కుటుంబ సభ్యులతో పాటు మండల మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు మండల నాయకులు టెంకర నిరంజన్ కాంగ్రెస్ నాయకులు కమ్మరి శ్రీకాంత్ చారి దేవరకొండ రఘు పాల్గొని అంగడికి (సంతకు) వచ్చే ఆకలితో ఉన్న ప్రజలకు అన్నం పెట్టి తమ దాతృత్వం చాటుకున్నారు.

నవతెలంగాణ
నవతెలంగాణ దినపత్రిక
వనపర్తి
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com

## గ్రామంలో సమస్యలను పరిష్కరించండి



**నవతెలంగాణ-మదనాపురం**

మదనాపురం మండలంలోని నర్సింగపురం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకుడు బిట్లి రాజశేఖర్ గ్రామస్తులతో కలిసి ఆదివారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ఎంపికి వివరించారు. మహిళా సంఘం భవన నిర్మాణం చేపడితే మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అదేవిధంగా నర్సింగపురం చిన్న తండాలో సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు.

## హైదరాబాద్‌కు తరలిన గౌడ సంఘం నాయకులు



**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూరు, అమరచింత మండలాలకు చెందిన గౌడ సంఘం నాయకులు ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారకార్యక్రమానికి తరలి వెళ్లారు. హైదరబాద్‌లోని గాంధీభవన్‌లో జరగనున్న ఈ కార్యక్రమానికి రెండు మండలాలకు చెందిన గౌడసంఘం నాయకులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణానికి చెందిన రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్, తిరుపతయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

## సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం పరిశీలన



కాలనీల్లో కొలతలు తీసుకుంటున్న నాయకులు

**నవతెలంగాణ- వీపనగండ్ల**

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని ఎస్సీవాడతో పాటు పలు కాల నీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ ఆదివారం పరిశీలించారు. ఆయన గ్రామస్తులతో కలిసి కాలనీల్లో తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఎన్ని మీటర్ల మేర వేయాల్సి వస్తుందని కొలతలు తీసు కున్నారు. గ్రామ అభివృద్ధి కోసం అవసరమైన పనుల కోసం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న కల్వరాల నర్సింహ

## రక్తదాన శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి

**నవతెలంగాణ- పెబ్బేరు**

పెబ్బేరు పట్టణంలోని మస్జీద్ ఏ మూస యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సేవాగుణంతో కులమతాలకి అతీతంగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. యువత దేశ అభివృద్ధి, సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని పిలుపు నిచ్చారు. శిబిరంలో దాదాపు 30 మంది యువకులు రక్తదానం చేశారు. వీరిని ఎస్సై అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ మతీన్, ఖుద్దుస్, మజీద్, జానీ, ఆర్బాబ్, మొయి నుద్దీన్, బురాన్, భాష ,నయ్యుమ్, రహీం,కమల్, నవాల్,ఆయుబ్, ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్, ఉపాధ్యక్షుడు జకీర్, కలీం, అమెర్, ఇర్ఫాన్, సమీర్, మునీర్, ముజ్జు,ముస్తాక్, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# పర్యాటకమయ్యేనా..?




- జూరాల ప్రాజెక్టు సందర్శనకు పిల్లాపాపలతో తరలొస్తున్న జనం
- వాహనాల పార్కింగ్, కూర్చోడానికి వసతులు లేక ఇబ్బందులు
- జింకలను తరలించిన అధికారులు
- ప్రాజెక్టు ఎడమ వైపు 40 ఎకరాల విశాలమైన స్థలం
- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సందర్శకుల డిమాండ్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే మొట్టమొదటి జలాశయం ఇది.. వర్షాకాలం వచ్చిందంటే ప్రాజెక్టును చూసేందుకు జనం కుటుంబ సమేతంగా తరలొస్తుంటారు.. కానీ అక్కడ సరియైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు.. ప్రాజెక్టు వద్ద పర్యాటక కేంద్రం ఏర్పాటు చేస్తామన్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగలడంతో ఎంతో దూరం నుంచి వచ్చిన తాము పిల్లా పాపలతో కొంతసేపు కూడా అహ్లాదంగా గడపలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..**

**నవతెలంగాణ- ఆత్మకూర్**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు రోజు రోజుకూ సందర్శకుల తాకిడి పెరుగుతోంది. వర్షాకాలం వచ్చిందంటే గేట్లు ఎపుడు తెరుస్తారా అని ఎదురు చూసే జనం అవి తెరవగానే కుటుంబ సమేతంగా తరలివస్తుంటారు. కానీ అక్కడ వారికి ప్రాజెక్టును చూడడమే తప్పా అహ్లాదంగా గడిపెందుకు కనీస వసతులు లేక పోవడంతో ఇబ్బం దులు పడుతున్నామంటున్నారు.

ఇటు ఆత్మకూరు నుంచి 15 కిలోమీటర్లు, అటు గద్వాల నుంచి 16 కిలోమీటర్ల దూరంలో కృష్ణానదిపై ఉన్న ఈ ప్రాజెక్టుకు వరద వచ్చిందంటే చూసేందుకు ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్, కర్నాటక ప్రాం తాల నుంచి జనం అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. ముఖ్యం గా ప్రాజెక్టు గేట్లు తెరిచిన సమయంలో ఎడమ వైపు సందర్శకుల తాకిడి అధికంగా ఉంటుంది. కాని ప్రాజెక్టు వద్ద అహ్లాదంగా గడిపేందుకు పార్కులు లేక పోవడంతో ఎంతో దూరం నుంచి వచ్చిన సందర్శకులు నిరాశకు గురైతున్నారు. ప్రాజెక్టు ఎడమవైపు దిగువ ప్రాంతంలో దాదాపు 40 ఎక రాల స్థలం ఉన్నా అక్కడ ముళ్ల పొదలు పెరిగి పోవడంతో వాహనాలు నిలిపేందుకు, వర్షం వస్తే కనీసం నిలుచోడానికి కూడా లేక పోండంతో ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఇదివరకు ఇక్కడ జింకల పార్కు ఉండేది. ప్రాజెక్టు ఉద్యోగి బాబుమియా జింకలను సంరక్షించేవాడు. దీంతో ఇక్కడికి వచ్చే చిన్నారులు వాటిని ఆసక్తిగా చూసేవారు కాని వాటి పోషణ భారం కావడంతో కొన్ని సంవత్సరాల క్రితం ఫారెస్ట్ అధికారులు జింకలను ఇక్కడి నుంచి అటవీ ప్రాం తానికి తరలించారు. కనీసం పిల్లలకు చూపేందుకు ఉన్న జింకలను కూడా ఇక్కడి నుంచి తరలించడంతో సందర్శ కులు నిరాశకు గురైతున్నారు.

కాగా ప్రాజెక్టు కుడివైపు అభివృద్ధి కోసం పర్యాటక శాఖ 2020 అక్టోబర్ రూ.15 కోట్లు మంజూరు చేసింది. వాటితో గార్డెన్, ఫుడ్‌కోర్టు, నవగ్రహాల వనం, ఆడిటోరియం వంటి పనులు కొనసాగుతున్నాయి. కానీ కుడివైపు కంటే ఎడమ వైవే సందర్శకుల అధికంగా తరలి వస్తుంటారు. ప్రాజెక్టు అవతలికి పోవాలంటే వాహనాలు, జనం రద్దీ అధికంగా ఉండడంతో ఆపసోపాలు పడాల్సి వస్తుందని ప్రాజెక్ట్ ఎడమ భాగంలో ఖాళీగా ఉన్న విశాలమైన ప్రదేశంలో పార్కులు తదితర వాటిని ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని పర్యాటకులు, సమీప గ్రామస్తులు అంటున్నారు.

**వర్షం వస్తే నిలువ నీడ లేదు**



ప్రాజెక్టు ఎంతో భాగుంటుందని చెబితే చూడడానికి వచ్చా కాని ఇక్కడ వర్షం వస్తే నిలువ నీడ లేదు. ఇక్కడ కేవలం డ్యాంపై భాగం మాత్రమే చూసి వెళ్లాలే తప్పా ఆహ్లాదానిచ్చేవి ఏమీలేవు, కనిసం పిల్లలు ఆడుకోడానికి చిన్న పార్కు కూడా లేదు. వర్షం వస్తే పర్యాటకులకు విడిది, గార్డెన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-బి.యూసుఫ్, సందర్శకుడు, కర్నూల్

### పర్యాటకానికి అనుకూలం

ప్రాజెక్టు ఎడమ కాలువ వైపు విశాలమైన స్థలం ఉంది. ఇక్కడ కృష్ణానదీ ప్రవహిస్తుండడంతో బెంగుళురులోని బృందావన్ గార్డెన్ మాదిరి పార్కు ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. సమీపంలో నందిమల్ల గ్రామానికి చెందిన వన సంరక్ష ణ కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రదేశంలో శివాలయం ఉంది దానిని అభివృద్ధి చేస్తే ఆధ్యాత్మికత పెంచే అవకాశం ఉంటుందని సందర్శకులు అంటున్నారు. అదేవిధంగా ప్రాజెక్టులో చేపలు అధికంగా లభిస్తుండడంతో ప్రాజెక్టు దిగువన ఎడమ కాలువ పరిసరాల్లో చేపల విక్రయాలు, చేపల వం టకాలు చేస్తుండడంతో సందర్శకులు వాటికి ఎగబడుతు న్నారు. దీంతో వ్యాపారులు చిన్న చిన్న గుడిసెలు వేసుకొని వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. తమకు ఇక్కడ మార్కెట్ సౌకర్యం కలిపిస్తే వ్యాపారులు పెరిగే అవకాశం ఉంటుందంటున్నారు. అలాగే చిన్నారుల అహ్లాదం కోసం ఎక్వేరియం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. మొత్తం మీద ప్రాజెక్టు ఎడమ కాలువ వైపు విశాలమైన ఖాళీ ప్రదేశంలో పార్కులు ఏర్పాటు చేస్తే ఎంతో దూరం నుంచి పిల్లా పాపలతో వచ్చే తాము ఆహ్లాదంగా గడపడంతో పాటు ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందని సందర్శకులు అంటున్నారు.

**ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి**



గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారికి జూరాల ప్రాజెక్టు ఎడమ వైపు పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరాం అందుకు వారు అంగీకరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కావున స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవ చూపి పర్యాటక కేంద్రం ఏర్పాటుకు కృషి చేయాలి.

- బి.కురుమూర్తి, నందిమల్ల

**ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేయాలి**



ప్రాజెక్టు ఎడమ కాలువ వైపు మత్స్య కార్మికులు చేప లు పట్టి విక్రయిస్తుంటారు. ఇక్కడ కొందరు వ్యాపారులు చేపల వంటకాలు చేస్తుండడంతో వాటికోసం జనం అధికంగా వస్తారు. ఇక్కడ వారికి వసతులు లేవు. ఇక్కడ ప్రత్యేకంగా మార్కెట్ సౌకర్యం కలిపిస్తే ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది.

- ఈ.రవి, నందిమల్ల

**సొంత ఖర్చులతో జింకలను సంరక్షించా..**



10 సంవత్సరాలు పాటు సొంత ఖర్చులతో జింకల పార్కు నిర్వహించా. మొదట ప్రాజెక్టు పరిసరాల్లో లభిం చిన నాలుగు జింక పిల్లలను 2002 నుంచి సంరక్షిం చా ను. అనంతరం మాజీ ఎమ్మెల్యే దయాకర్ రెడ్డి నాలుగు, స్థానిక పోలీసులు రెండు జింక పిల్లను ఇచ్చారు. మొత్తం వాటి సంతతితో 45 జింకలను సొంత ఖర్చులతో సంరక్షించేవాడిని. దీంతో ఇక్కడ జింకల పార్కులాగా ఏర్పాడడంతో పిల్లలు, పెద్దలు జింకలను చూసేందుకు వచ్చేవారు. వాటి పోషణ కష్టతరం కావడంతో ప్రభుత్వా నికి నివేదించా. దీంతో ప్రభుత్వం జింకలను 2012లో ఫారెస్ట్ అధికారులకు అప్పగించగా వాటిని హైదరా బాదులోని వనస్థలిపురం పార్కుకు తరలించారు.

- బాబుమియా, విశ్రాంత ఉద్యోగి



వనపర్తి 26వ వార్డు టీచర్స్‌కాలనీలోని గణనాథుడిని దర్శించుకుంటున్న చిన్నారెడ్డి



వనపర్తిలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు

## ప్రత్యేక పూజలందుకుంటున్న గణనాథుడు

**గణేష్‌లను దర్శించుకున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**నవ తెలంగాణ- వనపర్తి**

జిల్లాకేంద్రంలోని 26వ వార్డ్ టీచర్స్ కాలనీ యువకుల, కాలనీపెద్దల ఆహ్వానం మేరకు టీచర్స్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడుని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి దర్శించుకుని, భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యోగానంద రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు, డీ.కిరణ్ కుమార్ అడ్వకేట్,మాజీ కౌన్సిలర్ కమ్మర్ మియా, శ్రీనివాసపూర్ మాజీ ఉపసర్పంచ్, చీర్ల జనార్దన్ సాగర్, వనపర్తి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఖైరున్నీసా బేగం, షఫీ, పార్టీ యువ నాయకులు దాసరాజు భాస్కర్, బాబ, స్పందన కల్చరల్ సెంటర్ నిర్వాహకులు డప్పు స్వామి, తెలంగాణ జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్ర సాగర్, ప్రముఖ కళాకారుడు, శివలింగం, శ్రీనివాసచారి, రాంరెడ్డి సార్, మెట్టుపల్లి జయరాం, కాలనీ పెద్దలు పలుస మన్మథ గౌడ్,ఆకుల శివ రాజలింగం, కొత్త కాపు నారాయణరెడ్డి, మదిలేటి, తిరుపతయ్య మహేం దర్‌గౌడ్, సహదేవు డు, ఎలక్ట్రీషియన్ శ్రీను, కాలనీ యు వకులు, శ్రావణ్, సందీప్, మోహన్ గౌడ్, క్రాంతి, శ్రీకాంత్, కాలనీ మహిళలు, పాల్గొన్నారు.



**ఎమ్మెల్యే పూజలు**

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రెడ్డి, శారదారెడ్డి దంపతులు వెంకటేశ్వర టెంపుల్, చింతల ఆంజనేయ స్వామి ఆలయం, రాయిగడ్డ అమ్మవారి గుడి, గాంధీ చౌక్ పెద్దమ్మ తల్లి దేవాలయం, నరసింగయపల్లి ఆంజనేయ స్వామి టెంపుల్ బాల్ నగర్, ఇందిరా కాలనీ,ప్యాట గడ్డ గాంధీనగర్ , కర్రెమ్మ గుడి , మూలకంధకం, తో పాటు పలు కాలనీలలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మున్సిపల్ కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

ఆత్మకూర్: ఆత్మకూర్, అమరచింత పట్టణాలతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులను నిర్వాహకులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

**అన్నదాన కార్యక్రమం..**

వీపనగండ్ల: మండల కేంద్రంలోని ఆదర్శ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని దగ్గర ఆదివారం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా కల్వరాల గ్రామంలో తోట గేరి లో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అమరచింతలో గణపతిని దర్శించుకుంటున్ననాయకులు

ఆత్మకూరులో భారీ గణనాథుడికి చిన్నారుల పూజలు



వీపనగండ్లలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

### తెలంగాణ విలీన దినోత్సవాన్ని
## అధికారికంగా నిర్వహించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్

**నవతెలంగాణ- వీపనగండ్ల**

1948 సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, వంక గోపాల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం దగ్గర పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి చల్మారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన అమరవీరులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి మగ్ధుదుం మొహ ముదిన్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య చిత్రపటాలకు, శ్రీరామ్ ,వంక గోపా ల్ పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో, గోపాల్, గోపాలకృష్ణ, శ్రీనివాసులు, నరసింహ, లక్ష్మీనారాయణ, మహేష్ కురుమయ్య, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు




సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్

## హైదరాబాద్‌కు తరలిన ఏఐటీయూసీ నాయకులు

**నవతెలంగాణ-ఆత్మకూర్**

శాస్త్రీయ అధ్యయనం, భావవాదం భావజాలంపై ఆదివారం హైదరాబాదులోని హిమాయత్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో ఒకరోజు నాస్తిక అధ్యయన తరగతులు నిర్వహిస్తున్నట్లు నాస్తిక సమాజం వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జగదీష్ భాస్కర్ తెలిపారు. ఆదివారం వనపర్తి జిల్లా అమంచింత మున్సిపాలిటీ కేంద్రం నుండి అధ్యయన తరగతులకు వామపక్ష పార్టీల నాయకులతో కలిసి హైదరాబాదుకు బయలుదేరారు. ఈ సందర్భంగా జగదీష్ భాస్కర్లు మాట్లాడుతూ ఈ ఒకరోజు అధ్యయన తరగతుల్లో ప్రముఖులు నాస్తిక వాదం మూఢనమ్మకాలు భౌతిక భావవాదాలపై ప్రసంగిస్తారని తెలిపారు. హైదరాబాద్ కు తరలిన వారిలో వామపక్ష పార్టీల నాయకులు కె. విజయ రాములు, భక్తరాజు ,భక్తి లక్ష్మీనారాయణ, రవీందర్ ,మోష, కుతుబ్ ,రఘు, మహిళలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com




## ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-తిమ్మాజిపేట

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి ఆదివారం మహబూబ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలాంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మూడో స్థానంలో జిల్లా జట్లు



నవ తెలంగాణ-కందనూలు

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలబాలికల జట్లు మూడో స్థానంలో నిలిచాయి. ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు అంతర్ జిల్లాల 34వ ఖో ఖో రాష్ట్రస్థాయి అండర్-14లో బాలబాలికల పోటీలు హైదరాబాద్ కేంద్రంలోని మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనిలోని మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికల జట్లు మంచి ప్రతిభ కనబరచి తృతీయ స్థానంలో నిలిచిన ఉమ్మడి జిల్లా జట్లను అధ్యక్ష, కార్యదర్శులు కొత్వాల్ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్, జీఏ.విలియంలు అభినందించారనీ కోచ్‌లు, వెంకటేష్, హరీష్, రూప, కృష్ణ, టెక్నికల్ ఆఫీషియల్ చక్రవర్తిలు పాల్గొన్నారనీ జిల్లా సంయుక్త కార్యదర్శి సామరమేష్ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో రోడ్డు వెడల్పులో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పునర్ విగ్రహం నిర్మించడం కోసం గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువకులు, గ్రామస్తులందరూ కలిసి స్థల సేకరణ ఆదివారం చేశారు. అనంతరం నూతనస్థల సేకరణ స్థలంలో భూమి పూజచేశారు. కార్యక్రమంలో గ్రామంలోని అన్ని పార్టీలనాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడులు

- 17 బైకులు, 8 మొబైల్ ఫోన్లు
- నాలుగు పందెం కోళ్ళు
- రూ.13 వేల నగదు స్వాధీనం
- పదిమందిపై కేసు నమోదు




నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మంగనూరు శివారులోని చింతలబండ అటవీ ప్రాంతంలో కోడి పందాలు నిర్వహిస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ ఆదివారం వెల్లడించారు. నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో దాదాపు 30మంది వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరంపై దాడులు నిర్వహించి 10మందిని నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిర్వాహకుడు చేగుంటకు చెందిన గంటల నరేష్ సంఘటన స్థలం నుంచి తప్పించుకున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో 17 బైకులు, 8 మొబైల్ ఫోన్లు, నాలుగు పందెం కోళ్ళు, రూ.13వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో సీఐ కనకయ్య గౌడ్, ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, తిమ్మాజిపేట ఎస్సై నరేందర్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మైసమ్మకు మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో విరిసిన మైసమ్మ దేవతను పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి, అచ్చంపేట, కల్వకుర్తి నుంచే కాక ఆంధ్రప్రదేశ్‌లోని పాలు ప్రాంతాల నుంచి కూడా భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ ఆదివారం హుండీ ఆదాయం రూ.97వేలు వచ్చినట్లు ఆలయ ఈవో రామేశ్వర శర్మ, చైర్మన్ బుడుగు శ్రీనివాసులు తెలిపారు. 40వేల మంది భక్తులు పాల్గొన్నారు.

## లీడర్షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంలో.. మండల అధ్యక్ష, కార్యదర్శులు

నవతెలంగాణ-ఊట్కూర్



ముంబైలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ నేషనల్ లీడర్షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం చత్రపతి శివాజీ టెర్మినల్ వద్దగల హజ్ హౌస్‌లో రెండు రోజుల ప్రోగ్రాం కార్యక్రమంలో ఎంపీజే జిల్లా మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారని ఎంపీజే తెలంగాణ రాష్ట్ర మహమ్మద్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షులు జిల్లా నాయకులు ఖజీమ్ హుస్సేన్ ఫోన్‌లో నవతెలంగాణతో వారు మాట్లాడుతూ రెండు రోజులు జరిగే కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర అధ్యక్షులు హాజరయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 20మంది అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారన్నారు. దేశంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని సందేశాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీల సంక్షేమ కోసం కేటాయించిన మొత్తాన్ని సబ్‌ప్లాన్ క్రింద ఖర్చు చేయాలని ప్రభుత్వం ద్వారా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకై అక్రమ కబ్జాల నివారణకై ముస్లిం వక్ఫ్ బోర్డును న్యాయపరమైన అధికారులిస్తూ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు. నాసిరకం ఎరువులు అమ్మే మోసగాలను వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని, తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ముంబైలో జరిగిన సమావేశంలో అయుబ్ ఖాన్, సిరాజుద్దీన్, ఖాజీ హుస్సేన్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టెం వెంకన్న సన్నిధిలో కలెక్టర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బిజినేపల్లి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. దేవస్థాన పాలక మండలి తరపున సందడి ప్రతాప్ రెడ్డి, సందడి దేవేందర్ రెడ్డిలు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దేవస్థాన ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక బృందం శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు కలెక్టర్ కు ఆశీర్వచనాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు దేవస్థాన పరిసరాల్లో గడిపిన కలెక్టర్ వట్టెం వెంకన్న సన్నిధి ప్రకృతి రమణీయత, ఆహ్లాదకర వాతావరణంలో ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు.

# 'ఉపాధి'కి వసతులు కరువు

- ఉపాధి పనికి రోజు కూలీ రూ.60, 70..?
- పార, గడ్డపార ఖర్చులేవీ..?
- పని కొలతలు వాళ్ళ ఇష్టానుసారమే
- ఉపాధి పనులు తీసేస్తారేమో..?

నవతెలంగాణ - బల్మూరు

మండలంలో ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాల్సిన ఈజీఎస్ సిబ్బంది అధికారులు ఎలాంటి వసతులు కల్పించడం లేదని కూలీలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఈజీఎస్ మొత్తం జాబ్ కార్డులు 6242 ఉన్నప్పటికీ 4843 కుటుంబాలకు పనులు కల్పించడం జరిగిందని ఈజీఎస్ అధికారులు తెలుపుతున్నారు. ఎక్కడ కూడా కనీస వసతులు కల్పించలేదని కల్పించినట్లుగా రికార్డులు సృష్టించుకుంటున్నారేమోనని ఆయా గ్రామాల కూలీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పని ప్రదేశాలలో ఆయా పార్టీల వారు, సీఐటీయూ, సీపీఐ(ఎం) నాయకులు వసతులు కల్పించాలని ఎన్నో సందర్భాలలో అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయా గ్రామాల యువకులు యువజన సంఘాల నాయకులు ఆందోళన చేస్తున్నారు. ఉపాధి కూలీలకు పార గడ్డపార నిర్వహణ ఖర్చులకు ఎవరు డబ్బులు ఇవ్వరని తామే స్వయంగా గడ్డపారను సరి చేసుకుంటామని పారకు కాడను కూడా మేమే చేసుకుంటామని తెలిపారు. పనిచేసే చోట పారా, గడ్డపారతో పాటు వాటర్ బాటిళ్లు, తట్టాబుట్టలను కూడా తామే తీసుకెళ్తామని తెలిపారు. పనికి వచ్చాక పని చేసే వరకే మా బాధ్యత అని ఆ పనులను ఎవరు కొలుసుకుంటారో ఎంత రేట్లు వేసుకుంటారో అంతా వారి ఇష్టమేనని అంటున్నారు. ఫలానా పనికి ఇంత అంటూ తమకు ఎవరు వివరంగా చెప్పారని, ఇంత పని



చేసినట్లయితే ఈ రేటు పడుతుందని వివరించేవారు ఎవరు ఉండరని వాపోతున్నారు. గతంలో పనులు చేసే వద్ద మెట్లు ఉండేవారని ఈ పనికి ఇంత కొలత అని చూయించేవారని మెట్ల వ్యవస్థను తీసేయడంతో తమకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. మెట్ల వ్యవస్థను మళ్లీ పునరుద్ధరిస్తే కూలీ చేసే చోట ఏ పనికి ఎంత అనేది వివరంగా తెలిపేందుకు మెట్లు సహకరిస్తారని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులు ప్రారంభంలో పార, గడ్డపార, తట్టాబుట్ట, నీళ్ల బాటిల్, టెంట్లు, మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలు కల్పించేవారని, ఇప్పుడు ఏవి లేవని విచారం వ్యక్తం చేస్తున్నారు. గత అయిదారేయిన్లుగా ఇలా జరుగుతుందని రాను రాను ఈ

**పదేండ్ల కింద గడ్డపారలు ఇచ్చింద్రు.. మల్ల ఇయ్యాలే..**

గడ్డపారలు మొనలు సరిపుచ్చనికే పైసలు ఇచ్చేది. ఇప్పుడు ఇస్తలేరు. ఎండాకాలం చేసినందుకు ఎక్కువ పైసలు ఇస్తారంట అవి కూలి రేట్లలో కలపాలి.

- బాలస్వామి, ఉపాధి కూలీ.

**మట్టి పనులు చేస్తున్నప్పుడు తట్ట అవసరం..**

తట్టలు ఇయ్యలేదు మేమే ఇంటి వద్ద నుంచి తట్టలు తెచ్చుకుంటాం కూలీ రెట్లు పెంచాలి ఎండాకాలంలో ఇచ్చే ఎక్కువ శాతం కూలీ రేటును ఇయ్యాలే.

- భారీ మామ్, ఉపాధి కూలీ.

కరువు పనులను కూడా తీసేస్తారేమో అంటూ కూలీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పరులను పకడ్బందీగా అమలు చేయాలని గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు ఉపాధి పనులను మెరుగు పరచాలని ఆయా గ్రామాల కూలీలు అభిప్రాయపడుతున్నారు.

**ఎంత చేసిన 60, 70 రూపాయలే పడతయ్..**

ఎవరు కూలి రేట్లు ఏస్తారో తెలువదు. వస్తాం పనిచేస్తాం పోతం అంతే. ఏ వారం పైసలు ఎప్పుడు పడతాయో తెలువదు.

- మైబల్లి, ఉపాధి కూలీ.

**ఎంత చేసిన గావే పైసల్..**

వారానికి 1000, 1100ల రూపాయలు గంతే పడతాయి. అవి కూడా రెండు మూడు వారాలకోసారి ఎండాకాలం పైసలు ఎక్కువ ఇస్తలేరు ఎందుకు మరి. గా పక్క ఊర్లల్ల కూలీ ఎక్కువ వాడుతుందంట. మాకెందుకు పడతలేదు.

- మణెమ్మ, ఉపాధి కూలీ.

**పన్జేసేకాడ నీళ్లు దొరకవ్..**

వాటర్ బాటలల్ల నీళ్లు దెచ్చుకుంటం. కరువు పనికి పోతే నీళ్లు ఇస్తారంటే ఎప్పుడు ఇయరు. తాగనీకే నీళ్ళే ఉండవు. అట్లే పని చేసి పోతాం ఎండాకాలం పైసలు ఎక్కువ వస్తాయంట అవి ఇస్తలేరు.

- లక్ష్మమ్మ, ఉపాధి కూలీ

**మట్టి పనులు చేస్తున్నప్పుడు తట్ట అవసరం..**

తట్టలు ఇయ్యలేదు మేమే ఇంటి వద్ద నుంచి తట్టలు తెచ్చుకుంటాం కూలీ రెట్లు పెంచాలి ఎండాకాలంలో ఇచ్చే ఎక్కువ శాతం కూలీ రేటును ఇయ్యాలే.

- భారీ మామ్, ఉపాధి కూలీ.

'వృత్తి నైపుణ్యాలు లేని వారి కోసం ప్రధానంగా.. గ్రామీణ ప్రాంత వ్యవసాయ రైతులు, వ్యవసాయ కూలీల కోసం 2005లో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమల్లోకి వచ్చిందని చెప్పవచ్చు. గ్రామాలలో వ్యవసాయ సీజన్ అనంతరం రైతులు, రైతు కూలీలు పనులు లేక పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు. గ్రామాలలో ఉంటూ 100 రోజులపాటు అంటే మూడు నెలలు తమ ఊర్లలోనే ఉంటూ ఉపాధి పొందేందుకు ఉపయోగపడుతుందని పథకం అమలు సమయంలో చెప్పుకున్నారు. కొంతకాలం పాటు బాగానే ఉన్నా గత ఐదారేండ్లుగా ఉపాధి పనులు కాస్త ఉసూరుమంటున్నాయని, ఉపాధి హామీ చట్టాలు నీరుగారుతున్నాయని, కూలీలకు సరైన కూలీ గిట్టక అన్యాయం జరుగుతుందని పలువురు ప్రజా సంఘాలు, పార్టీల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీస వసతులు కరువైన వైనం.

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలం జటప్రోల్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ ఆవరణంలో సీపీఐ(ఎం) పార్టీ జెండాను శాఖ కార్యదర్శి ఎస్.హనుమంతు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణమాఫీ చేస్తామని రైతు భరోసానిస్తామని వాగ్దానం చేసింది. కానీ నేటికీ 50శాతం మంది రైతులకు రుణమాఫీ చేశారు. మిగతా 50శాతం మంది రైతులు రుణమాఫీ అవుతుందో లేదో అని ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు భరోసానివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు రూ.20వేల ఇవ్వాలన్నారు. అలాగే మండల కేంద్రంలో చాలామంది పేదలకు ఇళ్ల స్థలాలు లేవని వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలలో గత మూడేళ్ల ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్, దశరథం శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎస్.గోపాల్, తరుణ్, ఆంజనేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గేమ్యా నాయక్ తాండను గ్రామపంచాయతీగా గుర్తించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

గేమ్యా నాయక్ తండానున గ్రామపంచాయతీగా గురించాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండల పరిధిలోని గేమ్యా నాయక్ తండా సీపీఐ(ఎం) రెండోవ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జెండాను శాఖ కార్యదర్శి ఎస్.బాలు



ఎగరేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ కొల్లాపూర్ మండల పరిధిలోని గేమ్యా నాయక్ తాండను అన్ని అర్హతలు ఉన్న గ్రామ పంచాయతీగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజకీయంగా విభేదించే తాండను గ్రామపంచాయతీగా గుర్తించడం లేదన్నారు. అదేవిధంగా సాగు చేస్తున్న ఫారెస్ట్ భూములందరికి పట్టాలివ్వాలన్నారు. గతంలో రాజకీయ కారణాలతో తాండలో 11 మందికి పట్టాలివ్వలేదని తక్షణమే పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే రైతుబంధును ప్రభుత్వం విడుదల చేయాలని, డబ్బులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ చేయడంలో ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిందని విమర్శించారు. రుణమాఫీ అయిన వారికి మళ్లీ లోన్లు ఇవ్వకుండా అసైన్మెంట్ భూముల పేరుతో లోన్లు ఇవ్వడం లేదన్నారు. తక్షణమే రుణమాఫీ అయిన వారికి లోన్ ఇవ్వాలన్నారు. తాండలో మెడికల్ హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, క్యాంపులు నిర్వహించకపోవడం వల్ల గిరిజనులు అనేక రోగాలకు గురవుతున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.శివవర్మ జిల్లా నాయకులు ఎం.తారా సింగ్, శాఖ సభ్యులు మధు, సాయిరాం, నరేష్, శ్రీకాంత్, అంజి, భాష, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ ఉద్యోగులుగా గుర్తించాలి

- జేఏసీ తాలుకా అధ్యక్షులు ఆనంద్ గౌడ్

నవతెలంగాణ-అచ్చంపేట

తెలంగాణ రాష్ట్ర కేసీఆర్ గత ప్రభుత్వం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ కార్మికులను కన్వర్షన్ ప్రభుత్వ ఉద్యోగులు గుర్తిస్తామని చెప్పి మోసం చేశాడని, అందుకే ప్రభుత్వ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరూ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. ఈ రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పట్ల మాకు విశ్వాసం ఉందని, ఆర్టిజన్స్ కార్మికులను కన్వర్షన్ ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి మాకు న్యాయం చేస్తారని టీజీఎస్పీడీసీఎల్ జేఏసీ తాలూకా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. అచ్చంపేట పరిధిలోని హాజీపూర్ సబ్ స్టేషన్ యందు విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ స్పాట్ బిల్డింగ్ ఎస్పీఎం కార్మికులు ఉమ్మడి సమావేశం నిర్వహించుకున్నారు. జేఏసీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అన్ని రంగాల్లో ఉన్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేటందుకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఆర్టిజెన్స్ స్పాట్ బిల్డింగ్ ఎస్పీఎం కార్మికులు గత నాలుగు ఐదు సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నామని, అసెంబ్లీలో కూడా కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా చర్చించారని, అయినా కాలయాపనం చేయడం తగదన్నారు. వెంటనే చర్యలు చేపట్టి ఆర్టిజెన్సు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని



విజ్ఞప్తి చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగానే విద్యుత్ సంస్థ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభం కాకముందే ప్రభుత్వము మమ్మల్నిప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని కోరారు. మమ్మల్ని విస్మరిస్తే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తం గానే ఆర్టిజెన్స్ స్పాట్ బిల్డింగు ఎస్పీఎం కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామ న్నారు. ఏపీఎస్ఈబీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రికల్ బోర్డు సర్వీస్ రూల్స్ ఆర్టిజన్స్ స్పాట్ బిల్డింగ్ ఎస్పీఎం కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటయ్య, ఉపాధ్యక్షులు పి.శ్రీనయ్య, కోశాధికారి వెంకట్రాం నాయక్, తదితరులు ఉన్నారు. అనంతరం జేఏసీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులు ఎస్.మల్లేష్, గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఉపాధ్య క్షులు పి.శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్. వెంకటయ్య, కోశాధికారి ఏ.వెంకట్రాం నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజు, జగదీష్, సైకిల్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, లింగం, కమిటీ సభ్యులుగా మల్లయ్య, కరీం, జె.శ్రీను, సంతోష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర నాయకులు పి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు యండీ.జహింగీర్, వెంకటయ్య ఆధ్వర్యంలో ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా దస్తావేజు లేఖరుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా పి.పార్థసారధి, వైస్ ప్రసిడెంట్ వి.హరికృష్ణ, ఆర్.మధు, జనరల్ సెక్రటరి, యండీ.అన్వర్, జాయింట్ సెక్రటరి కృష్ణ, పరుశరాములు, వి.భరత్, హఫీజ్, ట్రెజరర్‌గా రఘు, ఈసీ మెంబర్లుగా ఆంజనేయులు గౌడ్, సురేందర్ రావు, రవి, మౌలానా ఎన్నికైనారు. దస్తావేజు లేఖరుల వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చేందుకు రాష్ట్ర నాయకులు కృషి చేస్తామని తెలిపారు. మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం కోసం కృషి చేస్తామన్నారు.

## అట్టహాసంగా గణనాథుని శోభాయాత్ర



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో రెబల్ యూత్ ఆధ్వర్యంలో వినాయకుని శోభాయాత్ర ఆదివారం భక్తి, సాంస్కృతిక, కళారూపాలతో అట్టహాసంగా కొనసాగింది. ప్రత్యేకంగా డప్పు కళాకారుల సంఘం, గొల్ల కురుమల బోలు వాయిద్యాలు, మహిళలు బొడ్డెమ్మలు, యువత, చిన్నారులు వివిధ కళారూపాల ప్రదర్శనలు నిర్వహించగా కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పు నృత్య, సాంస్కృతిక కళారూపాలను ఉత్సాహంగా వీక్షించారు. అంతకుముందు రెబల్ యూత్ సంఘం వారు వినాయకుని ప్రతిష్ఠించిన 2వ రోజు ఆదివారం నుండి 8వ రోజు శనివారం వరకు ఏడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, కాలనీ, పట్టణ, ఇతర ప్రజల ప్రేమాభిమానులను చురగొన్నారు. గణేశుని నవరాత్రి ఉత్సవాలలో, ప్రతి రాత్రి ఏదో ఒక ప్రత్యేకమైన ప్రోగ్రామ్(కోలాటం, బొడ్డెమ్మలు, భజనకీర్తనలు, మ్యూజికల్, క్లాసికల్ డాన్స్, మిమిక్రీ, మంత్రజాలం, ఆట పోటీ)లను నిర్వహించారు. మహిళ, యువత, చిన్నారులకు ఆటల పోటీలు చేపట్టి, విజేతలకు బహుమతులు అందజేశారు.



**తిమ్మాజిపేట :** మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా వినాయక నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజులపాటు కొలువుదీరి పూజలు అందుకున్న గణనాథులను అలంకరించి వాడవాడలా ఊరేగించి యువకులు నృత్యాలతో, మహిళల బొడ్డెమ్మలతో ఊరేగించి గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం నిర్వహించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాపయ్య రవీందర్ రెడ్డి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ముష్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోళ్ల లాలమ్మ దశ దినకర్మ కార్యక్రమంలో కుమారుడు తోల శ్రీనివాసులు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, మేకల చంద్రయ్య, జొన్నలబొగూడ మాజీ ఎంపీటీసీ ఆది ధర్మేందర్, చంద్రబండ తండ గ్రామ మాజీ సర్పంచ్ రామ్ లాల్, మల్లేష్, నరేంద్ర చారి, ఎం.శంకర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
సోమవారం | సెప్టెంబర్ 16, 2024 | www.navatelangana.com

## జిల్లాలో గణేష్ శోభాయాత్రను..

## ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా ప్రజలు గణేష్ శోభాయాత్రను శాంతి యుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు వారి నియ మాలు, సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. నారాయణపేట జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను 15,16 వ తేదీన ఉట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, 16, 17 వ తేదీన నారాయణపేట, కోస్గి, మరికల్, ధన్వాడ లో, 17, 18 వ తేదీలలో మక్తల్‌లో ఉత్సవాల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో వైన్ షాపులు బంద్ చేయడం జరుగుతుందని, గ్రామాల్లో బెల్ట్ షాపులను బంద్ చేయాలని, లేనిచో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శోభయాత్ర నిర్వహించే సమయంలో అధిక సౌండ్ నిచ్చే డీజేలు, పెట్టొద్దని , బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. అధిక సౌండ్ వచ్చే డీజేలు పెట్టడం వల్ల గుండె సంబంధిత సమస్యలున్న పేషంట్లు, వృద్ధులు, చిన్నపిల్లలను దృష్టిలో ఉంచుకొని సౌండ్ బాక్స్‌లు చిన్నవిగా పెట్టుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల వద్ద అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. విగ్రహాలను తరలించే వాహనాలలో మద్యం మత్తులో ఉన్న వారిని అనుమతించకూడదని, ఈ విషయాన్నీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడంవంటివి చేయరాదన్నారు. సోషల్ మీడియాలో ఎవరైనా ఒక వర్గాన్ని, ఒక మతాన్ని కించపరిచే విధంగా పోస్టులు చేసిన మెస్సెజ్‌లు షేర్ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ నిమ జ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. గణేష్ శోభాయాత్రకు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శోభయాత్ర సమ యంలో పోలీసులను, షీ టీమ్‌లు మఫ్టీలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, శోభాయాత్ర తిలకించడానికి వచ్చే భక్తులు, మహిళలతో ఎవరైనా అనుచితంగా ప్రవర్తించిన, ఇబ్బందులకు గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కాలనీలలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఊరేగింపు సమ యంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని, నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లే టప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూదన్నారు. పోలీస్‌వారికి సంబంధించి పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా గణేష్ నిమజ్జనం రూట్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సి.సి టివిలు 24ఐ7 ప్రకారంగా పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటయని తెలిపారు. గణేష్ నిమజ్జనం సమయంలో ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన సహించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిమజ్జనం రోజు ఆయా రూట్లలో విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బీ , తదితర శాఖల సమన్వయంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ఎస్.రుబికను సన్మానించిన ..

## కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన ఎస్. గోకారన్న ఎస్.సువార్తమ్మ దంపతుల కుమార్తె ఎస్.రూబిక జాతీయ అగ్రికల్చర్ ఐకార్ విభాగంలో 383 ర్యాంకు సాధించి,కేటగిరి విభాగంలో 48 ర్యాంకు సాధించింది. ఆదివారం మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విద్యార్థినీ రూబికను శాలువా కప్పి పుష్పగుచ్చాం అందించి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూబిక జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితం సాధించడం అభినందనీ యమని అన్నారు. చదువుతోనే పేదరికాన్ని నిర్మూలించడం జరుగుతుందని అన్నారు. సమాజంలో ఆస్తులు, ఐశ్వర్యాలు ఎన్ని ఉన్నా చదువు లేకపోతే సున్నా అని అన్నారు. విద్యా ర్థినీ, విద్యార్థులు ఎస్. రుబికను ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, పెద్దొడ్డి రామకృష్ణ, సద్దనోంపల్లి గోపాల్, డీ.ఆర్.శ్రీధర్, కుర్వ శ్రీనివాసులు, వెంకట్రాములు, ధోని ఆంజనేయులు, తిమ్మప్ప, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మధుసూదనాచారికి సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలోఆలయ ప్ర ధాన అర్చకులుగా పని చేస్తున్న మధుసూదనాచారిని జోగులంబ గద్వాల్ జిల్లాకు మఠా ధికారిగా నియమి తులయ్యారు. ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనం తరం మల్దకల్ మండల దేవాలయం వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు మఠాధికారి మధుసూదనాచారికి శాలువా పూలమాలతో సత్కరించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పరిధిలోని గద్వాల రీజియన్ మల్దకల్, అయిజ, గద్వాల, ధరూర్ రాఘవేంద్ర స్వామి మఠంకు సంబంధించి మఠాధికారిగా మల్దకల్ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అర్చకులు మధుసూదనాచారిని మంత్రాలయ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థ స్వామీజీ నియామక పత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో ధీరేంద్ర దాస్, అరవిందరావు, బాబురావు, చంద్ర శేఖర రావు, వెంకుబ్ రావు, చంద్రశేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, వీరారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భౌతికాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని నిడుగుర్తి గ్రామం మాజీ సర్పంచ్ భూత్పూర్ యశోదమ్మ భౌతికాయానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి, ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి , కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన కురువసాములు తల్లి పద్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆమె స్వగృహానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యేసన్న, జిల్లా కో కన్వీనర్ బండారు డేవిడ్ , జిల్లా మాజీ ఉపాధ్యక్షులు తిమ్మన్న లతో పాటు ముచ్చోనిపల్లి ఎమ్మార్పీఎస్‌గ్రామ అధ్యక్షులు దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా.. రైల్వే ట్రాక్ పనులు

మహబూబ్‌నగర్ డెస్క్ : మండలంలోని జోగులాంబ హాల్ట్ వద్ద రైల్వే పనులు జోరుగా సాగుతున్నాయి. ప్లాట్ఫార్మ్ సరిచేసి స్థానికులకు ఇబ్బంది లేకుండా రైల్వే శాఖ పనులను చేపడ్తోంది. వారం రోజుల్లో ఈ పనులను పూర్తిచేయాలనే ఉద్దేశంతో ముమ్మరంగా పనులను కొనసాగిస్తున్నారు. రైల్వే రాకపోక నిలుపుదల చేసి ప్లాట్ ఫారంను ఎత్తు పెంచే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఇట్టి పనులు కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో కొనసాగడం వలన టిప్పర్ల ద్వారా ఎర్రమట్టిని అల్లంపూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు నుంచి మట్టిని తరలించి పనులు చేస్తున్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తాచాటిన పేట విద్యార్థులు



నవతెలంగాణ - నారాయణపేట

జడ్చర్ల చంద్రఫంక్షన్ హాల్‌లో చీఫ్ ఆర్గనైజర్ సయ్యద్ అశ్వక్ మాస్టర్ నిర్వహించిన జాతీయస్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీలలో నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ మాస్టర్ అశోక్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న ఎం. అమూల్య, మహేశ్వరి, రాజేశ్వరీలు బంగారు, వెండి పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించారు. విజేతలకు అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, మాస్టర్ అల్తాఫ్, ఎస్ కే హాజీ, మాస్టర్ శివ కుమార్‌యాదవ్, మాస్టర్ రసూల్ తదితరులు పతకాలు , సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.

## గణేష్ నిమజ్జనం పూర్తయ్యేవరకు..

# అప్రమత్తంగా ఉండాలి

• డీఎస్పీ ఎన్. లింగయ్య




నవ తెలంగాణ - ఊట్కూర్

గణేష్ నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలి డీ.ఎస్.పీ ఎన్ లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లో గణేష్ నిమజ్జనం సందర్భంగా బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి డీఎస్పీ భద్రతాపరమైన సలహాలు , సూచనలు అందించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూడాలని , ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జన సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా చర్యలు తీసుకో వాలన్నారు. నిమజ్జనం పూర్తయ్యేవరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. విధుల్లో ఉండే పోలీస్ లు అలసత్వం వహించరాదని , గణేష్ ఊరేగింపు సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీసులు తమ కేటాయించిన ప్రదేశంలో ఉంటూ సంయమనం పాటించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలన్నారు. ఊట్కూర్ గణేష్ నిమజ్జనంలో 180 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు చంద్ర శేఖర్, శివ శంకర్, ఐ నరసింహ, స్థానిక ఎస్ఐ కృష్ణంరాజు, ఎస్సై అశోక్ బాబు ఎస్ ఎం నవీద్, కుర్మయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

• అయిజ అఖిలపక్ష నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అయిజ అఖిలపక్ష నాయకులు అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో అధ్యక్షులు చాకలి ఆంజనే యు లు ఆధ్వర్యంలో అయిజ అఖిలపక్ష కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అయిజ పట్టణం, మండలంలోని వివిధ సమస్యల పై చర్చించారు. విద్య, వైద్యం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, అయిజ నుంచి ఎరగెర వరకు బస్సు సౌకర్యం, కర్నూల్ నుంచి అయిజ వరకు కల్వర్టుల దగ్గర బ్రిడ్జీల నిర్మాణం, మండలం లోని పాఠశాలలో మౌలిక వస తులు, 30 పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తేవడం తదితర అంశాలపై చర్చించారు. ఈ చర్చలో ప్రధానంగా పోలోని వాగు బ్రిడ్జీ తొందరగా పూర్తి చేయాలని , లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడ్తామని అఖిలపక్ష కమిటీ నాయకులు హెచ్చరించారు.

## బీఆర్ఎస్వీ నాయకుల అరెస్ట్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నీట్ జీవో నెంబర్ 33 రద్దు చేసి స్థానికులకు అవకాశం కల్పించాలని, లేకపోతే తెలంగాణ రాష్ట్రంలో 24,000 మంది విద్యార్థులకు నీట్ లో ప్రవేశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆదివారం మినిస్టర్ క్వార్టర్ ముట్టడికి ప్రయత్నించడంతో పోలీసులు బీఆర్ఎస్వీ నాయకులు అరెస్టు చేశారు. భవన్‌నుంచి మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు అప్రమత్తమై ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. కురువ పల్లయ్య, కోట్ల మహిపాల్ ముదిరాజ్, అభిలా షలను పోలీసులు హైదరాబాదులోని ఫిలింనగర్‌లోని పోలీస్ స్టేషన్ కి తరలించారు.

## విజేతలకు నగదు బహుమతి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని బలిగేర గ్రామంలో వర సిద్ధి వినాయక 9 రోజు సందర్భంగా మాలిపటెల్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సందేపురాళ్లు ఎత్తు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి గిర్రప్పగాళ్ల హనుమంతు రూ.2000, రెండవ బహుమతి ముకయ్యగల్ల తిమ్మప్ప రూ.1500లు, మూడవ బహుమతి జంగమయ్యగల్ల వీరేశ్, రూ. 1000లు, నాలుగవ బహుమతి జంగమయ్యగాళ్ల నర్సింహులు రూ. 500లు అందజేశారు. ఈ కార్యక్రమంలో భజ రంగ్ బోయ వాల్మీకి యూత్ అసోసియేషన్ మెంబెర్స్ అధ్యక్షులు, కురువ బజారి, గిర్రప్ప గాళ్ల హనుమంతు, చిన్న గిర్రప్ప, బాస అశోక్‌కుమార్‌నాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ..

## ప్రతిపాదనను విరమించుకోవాలి

• తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ కిరణ్



నవ తెలంగాణ - ఊట్కూర్

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని తెలంగాణ ప్రగతి శీల భవనం ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్. కిరణ్ , జిల్లా సహాయ కార్యదర్శి కంకరాయుడు అన్నారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విషయాన్ని నిరసిస్తూ మండలంలోని పెద్దపొర్ల గ్రా మంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ భవన అండ్ తదితర నిర్మాణా కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద , సహజ మరణం, శాశ్వత , పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతను తప్పించుకోవాలని ఆలోచను ఉపసం హరించు కోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియ మించి నిధులను దారి మళ్లించకుండా కార్మిక సంక్షేమ కోసమే ఖర్చు చేయా లన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలను ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వేల్ఫేర్ బోర్డు ద్వారా అందించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభు త్వం కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే ఆలోచన ఉప సంహ రించుకో వాలన్నారు. ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, ఏసీఎల్, డీసీఎల్ జూని యర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు అందించుటకు నిబంధన రూపొందించాన్నారు. పలు డిమాండ్స్‌తో సెప్టెంబరు 18న నారా యణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 23న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో హైదరా బాదులో జరిగే మహాధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తమ పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డుని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికుల పట్ల ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ప్రగతిశీల భవన,తదితర నిర్మాణ రంగ కార్మిక సంఘం నాయకులు చిన్నబాలు, తిప్పయ్య, బాబు, కథలప్ప, గడ్డం కురుమయ్య, కోళ్ల నాగేష్, రాఖీ, కావిలి బాలప్ప పాల్గొన్నారు.

## వినాయకుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండలంలోని గుడె బల్లూర్ గ్రామ పంచాయతీ చెక్‌పోస్ట్ మారుతినగర్‌లో ప్రతి ష్ఠించిన గణపతి ప్రత్యేక పూజల్లో ఆదివారం మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మె ల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమలో బీఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, నర్వ మాజీ ఎంపీపీ జయ రాములు శెట్టి, నాయకులు ఈశ్వర్ యాదవ్, నాయుడు, తిమ్మప్ప, వెంకటేష్, మారుతి నగర్ వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ, ముస్లింలు ఐక్యంగా సాధించిన సమరమే..

• డివిజన్ కార్యదర్శి సలీం

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం




ఊట్కూర్‌లో..




మక్తల్‌లో..

నవ తెలంగాణ - ఊట్కూర్

హిందూ, ముస్లింలు ఐక్యంగా సాధించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రాముఖ్యతను వివరిస్తూ సెప్టెంబర్ 13 నుంచి 18 వరకు సభలో సమావేశాలు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ పిలుపులో భాగంగా ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మక్తల్ డివిజన్ కార్యదర్శి, మండల కార్యదర్శి కొత్తపల్లి రామాంజనేయులు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్ కోటి చెన్నప్పలు మాట్లాడుతూ1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గెరిల్లా యోధులతో కమ్యూనిస్టుల వీరుల రక్తంతో తెలంగాణ నేల పులకించి పరవళ్లు తొక్కిందన్నారు. పది లక్షల ఎకరాలు భూమిని పంచి పెట్టి వెట్టిచాకిరీని రద్దు చేసిందని పేర్కొన్నారు. కౌలు రైతుల హక్కులు కల్పించిందని, 3000 గ్రామాలను బానిసత్వం నుంచి విముక్తి చేసిందన్నారు. భూమిని పంచి గ్రామాలలో భూస్వామ్య దురాంకారపు కోరలు విరిచి స్వేచ్ఛ అందిం చిందన్నారు. ఈ పోరాటం నిజాం రజాకారులను పోలీసు దౌర్జన్యాన్ని నెహ్రూ పటేల్ మిలిటరీ నరహంతకత్వాన్ని ఎదుర్కొన్నదని అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భూమికోసం విముక్తి కోసం పోరాడి తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విసునూరు దేశముఖ్ కాల్పుల్లో అమరుడయ్యారని, భూమి కోసం పోరాడి ఐలమ్మ కొడవలి పట్టి నిజాం రజాకార్లను ఎదిరించిందన్నారు. 4000 మంది పటేల్ సైన్యం ఊచ కోత కోసిందన్నారు. భూస్వామ్యం నిజం రాచరికంపై విరోచిత విజయాలను సాధించుకున్న తెలంగాణ పోరాటాన్ని ముందు నడుపుతున్న కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. నిజాం రాజు నెహ్రూ పటేల్ మధ్య జరిగిన రాజీ ఒప్పందం సెప్టెంబర్ 17న పటేల్ సైన్యాలు తెలంగాణకు వచ్చాయని పేర్కొన్నారు. భూస్వాముల ,జమీందారుల భూములను తిరిగి జమిందార్లకు అప్పగించారని, తెలంగాణ సాయిధ రైతాంగ విముక్తి పోరాటాన్ని అణిచివేశారన్నారు. అందుకే సెప్టెంబర్ 17 విద్రోహమే అన్నారు. చరిత్ర ను వక్రీకరించడం తగదన్నారు. హిందూ ,ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు కృష్ణయ్య ,వై రాజు చిన్న బాలు ,సీ. అంజప్ప, కొల్లంపల్లి మల్లేష్, వై. నరసింహులు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు చంద్రములు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ - 17 ముమ్మాటికీ విద్రోహమే..**

నవతెలంగాణ - మక్తల్

సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ అధ్యర్యంలో సెప్టెంబర్ - 17ను తెలంగాణ విద్రోహ దినంగా పాటించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం , జిల్లా నాయకులు ఎస్.కిరణ్ అన్నారు. ఆదివారం మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ నాయకులు అధ్యక్షత వహించగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి సలీం , జిల్లా నాయకులు ఎస్. కిరణ్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ -17న తెలంగాణ ప్రజలకు విద్రోహం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజలు రైతులు కుల ,మతాలకు అతీతంగా భూమి, భుక్తి, వేట్టిచాకిరీ విముర్తి కోసం భుస్వాములు, రజాకార్ నిజం పోలీస్‌ల దౌర్జన్యాలకి వేతిరేకంగా కమ్యునిస్టుల ఆధ్వర్యంలో వందలాది గ్రామాల ప్రజలను చైతన్యపరిచి అనేక పోరాటాలు చేశారన్నారు. దున్నే వానిదే భుమి అనే నినాదంతో భుస్వాముల ఆదినంలో ఉన్న 10 లక్షల ఎకరాల భుమిని కుల, మతాలకు అతీతంగా రైతులకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని అన్నారు. ఈ రోజును విమొచన ఒకరూ.. విముక్తి అని ఒకరూ పేర్కొంటున్నారన్నారు. పటేల్ సైన్యం హైద్రాబద్ వచ్చి కాపాడింది నిజాంను, భుస్వాములను అని, కాని తెలంగాణ ప్రజలను కాదన్నారు. పటేల్ సైన్యం హైద్రాబాద్ వచ్చి నిజంను జైల్లో వేయలేదని, గౌరమర్యాదలు చేసి 1948 నుంచి 1952వరకు హైద్రాబాద్ గౌవర్నర్‌గా నియ మించారని పేర్కొన్నారు. నిజాం పటేల్ సైన్యం సహకారంతో తెలంగాణ పేదలు, రైతులు, కమ్యూనిస్టులను చిత్రహింసలకు గురిచేసి 2500 మందిని చంపి పదిలక్షల ఎకరాల భుమిని తిరిగి భుస్వాములకు అప్పజేప్పారని అన్నారు. అందుకే తెలంగాణ ప్రజలకు విద్రోహం, నిజం, భుస్వాములకు విమొచన జరిగిందని సెప్టెంబర్ 17ను విమోచన కాదు, విలీనం కాదు ముమ్మాటికి సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా జరుపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎ జి భుట్టో, నాయకులు మహిమూద్, రాజు, ఆంజనేయులు, పంచదేవ్ పాడు రాజు , వెంకటేష్, మల్లేష్, మారెప్ప, లోకేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల దర్శించుకున్న మాజీ స్పీకర్



నవతెలంగాణ - అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం శాసన సభ మాజీ స్పీకర్ మధుసూ దనాచారి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. వీరికి ఆలయఅర్చకులు సాదర స్వాగతం పలికే జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితోపాటు కార్మిక శాఖ కమిషనర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణికుముదిని దేవి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభస్వాగతంపలికారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని.. వ్యక్తి మృతి



నవ తెలంగాణ - క్రిష్ణా

గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని హిందూపూరు గ్రామం శివారులోని 150వ జాతీయ రహదారి పై శనివారం అర్ధరాత్రి చోటుచే సుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలం కేంద్రానికి చెందిన సంగప్ప(43 ) తన ద్విచక్రా వాహనంపై రాయ చుర్ నుంచి కృష్ణ గ్రామానికి వస్తుండగా హిందూపూర్ వాగువద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సంగప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. హిందూపూర్ గ్రామానికి చెందిన యువకులు కుటుంబ సభ్యులు, పోలీస్‌లకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వం అస్పత్రి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవిద్ తెలిపారు. సంగప్పకు భార్యతో పాటు ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు.